



# మనం

## కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు





గురువారం | 19 | మార్చి | 2026 | పేజీలు: 8


## శ్రీ పరాభవనామ సంవత్సరంలో వైభవంగా ఉండాలి

అజ్ఞానం, అహంకారం, బలహీనతలను జయించి ఉన్నత స్థితికి ఎదిగేందుకు ప్రతీక అయిన శ్రీ పరాభవనామ సంవత్సరం జిల్లా ప్రజల జీవితాల్లో కొత్త విజయాల వెలుగులు నిండాలని ఆకాంక్షిస్తూ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.



6 లో




# దివ్యాంగుల సాధికారతకు... సరికొత్త శక్తి

**ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసేలా దివ్యాంగ శక్తి పథకం**

**స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ దిశగా ప్రయాణం**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



వివరాలు మెయిన్‌లో...

అన్ని వర్గాల సంక్షేమం లక్ష్యంగా ముందడుగు వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సాధికారతకు కొత్త శక్తినిచ్చేందుకు దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని, దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ప్రగతి దిశగా పయనించేందుకు ఈ పథకం దోహదం చేస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. దివ్యాంగ శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి.. ఉప ముఖ్యమంత్రి, .. మంత్రి నారా లోకేశ్‌తో కలిసి మంగళగిరిలో ప్రారంభించిన అనంతరం విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ - సిటీ టెర్మినల్ ఒకటో నంబరు ప్లాట్‌ఫాం వద్ద జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాల్గొన్నారు. దివ్యాంగ శక్తి పథకం ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. దివ్యాంగులతో కలిసి బస్సులో కొంత దూరం ప్రయాణించారు. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించవచ్చని వారికి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గతంలో ఉన్న నిబంధనలను తొలగించి దివ్యాంగ శక్తి ద్వారా 21 కేటగిరీల్లో 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వికలాంగత్వం ఉన్నవారికి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతోందన్నారు. **-విజయవాడ, మనంబ్యూరో**

# దివ్యాంగ శక్తితో... దివ్యాంగులకు మేలు

5 లో

**కృష్ణాజిల్లా కలెక్టర్ డికె బాలాజీ**



రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు పలు రాయితీలు కల్పించడంలో భాగంగా దివ్యాంగ శక్తి పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. బుధవారం ఉదయం కృష్ణా జిల్లా కలెక్టర్ పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార రాజా, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తిలతో కలసి పామర్రు లోని సచివాలయం-1 నుండి దివ్యాంగులతో ఉన్న గూడూరుకు ఒక బస్సు, కూచిపూడి కి మరో బస్సు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. **-మచిలీపట్నం, మనం న్యూస్**

## మైనారిటీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోంది

**మంత్రి కొల్లు రవీంద్ర**



వివరాలు మెయిన్‌లో...

## రాష్ట్ర ప్రజలకు వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉగాది శుభాకాంక్షలు



వివరాలు మెయిన్‌లో...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పరాభవ నామ ఉగాది పర్వదినం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సర ఆరంభ ఉగాది పండుగ ప్రతి ఇంటికీ కొంగ్రొత్త ఆశలు, లక్ష్యాలు, ఆలోచనలు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలన్నారు.

## అకాలవర్షం తో ఇబ్బంద్ది పడ్డ వీరలపాడు ప్రజానీకం

వీరులపాడు, మార్చి 18 (మనం న్యూస్)ః బుధవారం కురిసిన అకాల వర్షం తో వీరులపాడు ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బుధవారం సాయంత్రం ఒక్కసారిగా మేఘావృతమైదువ్ము ధూళితో వర్షం పడటంతో ఇప్పటివరకు ఎండ తీవ్రతతో ఉన్న ప్రజలు ఒక్కసారిగా వర్షం పడి వాతావరణం చల్లగా మారడంతో ప్రజలు ఊపిరిపించు కున్నారు. ఈఅకాల వర్షంతో రైతులు రైతు కూలీలు ఇబ్బంది పడ్డారు. పెద్దక గాలి రావడంతో మండలంలోని పలు గ్రామాలలో కొన్ని చోట్లా చెట్లు గాలికి కొమ్మలు ఇరిగి పడడంతో విద్యుత్ కు కొద్దిసేపు అంతరం ఏర్పడింది. విద్యుత్ శాఖ వారు ముందుగానే విద్యుత్ను కొన్నిచోట్ల విద్యుత్తును నిలిపివేశారు.

## గోద్రెజ్ జెర్సీ ఇండియా 2025-26 ఆర్థిక సంవత్సరం లాక్టోగ్రాఫ్ ఫలితాలు

గాంధీనగర్, మార్చి 18 మనం న్యూస్: భారతదేశంలో పాలతో ఉన్న అనుబంధం కేవలం ఒక గ్లాసు పాలు తాగడానికే పరిమితం కాలేదు. మన అల్పాహారం, పండగ సమయంలో పంచుకునే మిఠాయిలు, రోజువారీ వంటలు, ఇప్పుడు ప్రోటీన్ షేక్స్, స్మూతీలలో కూడా పాలు భాగమయ్యాయి. గోద్రెజ్ జెర్సీ విడుదల చేసిన లాక్టోగ్రాఫ్ నివేదిక ప్రకారం.. భారత దేశంలో 75.8 శాతం మంది ఇప్పుడు యాక్టివ్ డైరీ వినియోగదారులుగా ఉన్నారు. అంటే వీరు కేవలం పాలు మాత్రమే కాకుండా పెరుగు, పనీర్, నెయ్యి, వెన్న, లస్సీ, యోగర్ట్, చీజ్ వంటి రకరకాల పాల ఉత్పత్తులను క్రమం తప్పకుండా వాడుతున్నారు. పాలు కేవలం అప్పుడప్పుడు తీసుకునే అదనపు పానీయం మాత్రమే కాదు.. అన్ని ప్రాంతాలు మరియు అన్ని తరాల వారి భారతీయ ఆహార సంస్క ృతిలో భాగమైపోయిన రోజువారీ బహుళ-ఉత్పత్తుల పోషకాహార వ్యవస్థగా డైరీ ఆవిర్భవించింది. ఒక గ్లాసు పాలకు బదులుగా, భారతీయ గృహాలు ఈ నివేదిక పేర్కొన్న విధంగా ఒక 'డైరీ బాస్కెట్'ను (పాల ఉత్పత్తుల సముదాయం) నిర్మించు కుంటున్నాయి. యాక్టివ్ డైరీ వినియోగ దారులలో జాతీయ స్థాయిలో పెరుగు (80 శాతం), పనీర్ (76 శాతం), వెన్న (74 శాతం), నెయ్యి (71 శాతం) అత్యంత ఇష్టపడే ఉత్పత్తులుగా ఉన్నాయి. వీటి తర్వాత వరుసగా లస్సీ (63 శాతం), చీజ్ (58 శాతం), యోగర్ట్ (57 శాతం), సంప్రదాయ పాల మిఠాయిలు (55 శాతం) ఉన్నాయి. వంటల్లో, భోజన అనుబంధ పదార్థాలుగా, చిరుతిళ్లుగా మరియు వేడుకలలో డైరీ పోషిస్తున్న పాత్రను ఈ విస్తృత వినియోగం నొక్కి చెబుతోంది.

## దేశవ్యాప్త ఇసుజు ఐ-కేర్ ప్రీ-సమ్మర్ క్యాంప్‌ను ప్రకటించిన ఇసుజు మోటార్స్ ఇండియా




గాంధీనగర్ మార్చ్ 18 మనం న్యూస్: ఉత్తమ సేవ, యాజమాన్య అనుభవాన్ని అందించాలనే ఇసుజు యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించే ప్రయత్నములో, ఇసుజు మోటార్స్ ఇండియా తన ఇసుజు డి-మ్యాక్స్ పిక్-అప్స్, ఎస్‌యువీలకు ఒక దేశ-వ్యాప్త 'ఇసుజు ఐ కేర్ ప్రీ-సమ్మర్ క్యాంప్'ను నిర్వహిస్తుంది. వినియోగదారులకు ఉత్తేజకరమైన ప్రయోజనాలను, ఈ కాలంలో దేశవ్యాప్తంగా సమస్యలు-లేని డ్రైవింగ్ అనుభవము కొరకు నివారణాత్మక నిర్వహణ పరీక్షలను అందించడం ఈ సేవా శిబిరం లక్ష్యం. ఇసుజు కేర్ ప్రయత్నం అయిన ఈ ప్రీ-సమ్మర్ క్యాంప్ అన్ని ఇసుజు అధీకృత డీలర్ సర్వీస్ అవుట్‌లెట్స్ లో 23-28 మార్చ్ 2026 మధ్యలో (రెండు రోజులు కలుపుకొని) నిర్వహించబడుతుంది. ఈ సమయములో, వినియోగదారులు తమ వాహనాల కోసం ప్రత్యేక ఆఫర్లు, ప్రయోజనాలను కూడా అందుకోవచ్చు.

## విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం వారి ఉగాది పురస్కారాలు



మచిలీపట్నం మార్చి18(మనం న్యూస్)ః విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం, స్వర్ణకారులు సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఉగాది పురస్కారాల కరపత్రాన్ని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం కోశాధిపతి పెంటా శివప్రసాద్ అధ్యక్షతన విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ సాంస్కృతిక సమాజ వివిధ సంఘాలలో సేవలు అందించిన సేవామూర్తులకు ఉగాది పురస్కారాలు కన్యకా పరమేశ్వరి స్ట్రీట్ లైన్లో ఏర్పాటు చేయు వేదికపై నేడు గురువారం వేడుక జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం ప్రతినిధులు మానేపల్లి కృష్ణ మోహన్,గాదె వీరభద్రాచార్యులు రాష్ట్ర స్వర్ణకార సంఘం కార్యదర్శి గడ్డంరాజు,విశ్వబ్రాహ్మణ స్వర్ణకార నాయకులు బొండాడకొండా, చేబ్రోలురవి,నాదే ఆలీ,పడమటి రామ్మోహన్ రావు,ఆలపాటి సుధాకర్, గాదె వెంకటరమణ, గరుగుదుర్గ ప్రసాద్, శ్రీనివాస్, వంకాయల రవీంద్ర, పి.శరశ్చంద్ర,పాండు రంగారావు పాల్గొన్నారు

## అర్ టి సి బస్ స్టేషన్ లో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసిన స్రవంతి చారిటబుల్ ట్రస్ట్




హనుమాన్ జంక్షన్, మార్చి 18 ( మనం న్యూస్ )ః పీ4 పథకంలో భాగంగా హనుమాన్ జంక్షన్ బస్ స్టేషన్లో స్రవంతి చారిటబుల్ ట్రస్ట్, అన్వి సూపర్ స్పెషాలిటీ క్లినిక్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ను ఏపీ ప్రభుత్వ విప్,గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ శ్రీదేవి ని అభినందించారు. హనుమాన్ జంక్షన్ వంటి రద్దీగా ఉండే బస్ స్టేషన్లో ప్రయాణికుల కోసం శుభ్రమైన తాగునీరు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ ఆర్వో ప్లాంట్ ద్వారా రోజూ బస్సు ప్రయాణికులు, స్థానిక ప్రజలు సురక్షితమైన తాగునీటిని సులభంగా పొందగలరని తెలిపారు. సేవా భావంతో ప్రజల కోసం ఇలాంటి సదుపాయాలు ఏర్పాటు చేయడం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ప్రజలకు అవసరమైన ప్రాథమిక వసతులు అందించడంలో ప్రభుత్వం, సేవా సంస్థలు కలిసి పనిచేస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ జనసెన పార్టీ సమన్వయ కర్త చలమలశెట్టి రమేష్ బాబు, గన్నవరం మార్కెట్ కమిటీ చైర్మన్ గూడవల్లి నరసయ్య, అర్ టి సి ఈ డి జివరత్నం, డి ఎం పిట్టా శివాజీ, స్పెషల్ ఆఫీసర్ షాహిద్ బాబు ,ఎం డి ఓ జోగేస్వరరావు ఎం ఇ ఓ రామ్ బాలా సింగ్, కొమ్మా విజయ్, ఇ ఓ శేష పూర్నేశ్వరి,మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, టౌన్ పార్టీ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు, కొమ్మారెడ్డి రాజేష్,చలసాని శ్రీనివాసరావు,మాదాల శ్రీనివాసరావు, యజ్ఞావరపు శ్రీనివాసరావు, గార్లపాటి రాజేశ్వరరావు,వేగిరెడ్డి పాపారావు, కలపాల నాని,చింతల వెంకట శివ అప్పారావు,దుట్టా శ్రీమన్నారాయణ, చిన్నాలా చిన్నా, ఆళ్ళ వెంకట గోపాలకృష్ణ, వరిగంజి కిషోర్ ,దాసరి బెనర్జీ,పరుచూరి సుజిని,బేతాళ ప్రమిలారాణి, వద్దిల్లి లక్ష్మీ, కడగల శ్రీనివాస రావు,అల్లంసెట్టి శ్రీనివాస్ ,గొట్టాపు వాసు,, మొవ్వ రామారావు, వీరమాచినేని బుజ్జి, జాస్తి భూపతి,మేడేపూడి రామమోహనరావు, పోతుమర్తి సత్యన్నా రాయణ, ముత్యాల సువర్ణ రాజు, యజ్జవరపు రంగా రావు తదితరులు పాల్గొన్నారు.

## జీ కానూరులో రైతన్న మీ కోసం కార్యక్రమం

మచిలీపట్నం మార్చి18(మనం న్యూస్)ః కృష్ణ జిల్లా మచిలీపట్నం నార్త్ మండలంలోని కానూరు పంచాయతీ జీ కానూరు గ్రామంలో ఈ రోజు రైతన్న మీ కోసం కార్యక్రమం డోర్ టూ డోర్ ప్రచారంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృష్ణ జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్నదాత సుకీభవ నిధులు జమ కావడంతో ప్రతి రైతు కుటుంబం సంతోషంగా ఉందన్నారు. రైతులు అధిక దిగుబడులు సాధించి తమ ఆదాయం పెంచుకోవాలని సూచించారు. రైతును రాజుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన ఐదు ముఖ్య అంశాలను గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించారు. ప్రతి ఎకరాకు నీరు అందించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించారు. బీజ అమృతం తయారీ, విత్తన గుళికలు తయారీ వంటి అంశాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వర ప్రసాద్, వీ.ఆర్.ఓ సుబ్బాయ్య దాస్, కోఆపరేటివ్ బ్యాంకు సెక్రటరీ అడపా శ్రీనివాసరావు, గోపు వెంకటరమణ, గణపబత్తుల చోడమనిరావు, గణపబత్తుల తాతయ్య, దివి రంగబాబు, పుప్పాల నాగేశ్వరావు, చిటికినేటి పాండురంగారావు, మరుబోయిన వెంకటాచలం, స్వర్ణ గ్రామ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## నందిగామ నియోజకవర్గంలో ప్రతి టిడిపి కార్యకర్త షాడో ఎమ్మెల్యేనే



కంచికచర్ల,మార్చి18 (మనం న్యూస్ ): నందిగామ నియోజకవర్గంలో ప్రతి టిడిపి కార్యకర్త షాడో ఎమ్మెల్యేగానే పనిచేస్తారని,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు తోడు నీడగా ఉంటారని మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో నాయకులు నన్నపనేని నరసింహారావు, మన్నే సాత్విక, వేమా వెంకట్రావు, మురకొండ ఏడుకొండలు, వేమా కిషోర్ ,బర్రె శంకరరావు బుధవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైసీపీ నాయకులు మాజీ ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావులు కంచికచర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కంచికచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ కోగంటి బాబు పై అవాకులు చవాకులు పేలుతున్నారని నోరు అదుపులో పెట్టుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని టీడీపీ నాయకులు హెచ్చరించారు. దేవాదాయ శాఖ భూములను కాజేశారని,, శనగల కొనుకోగోళ్లలో కింటాకు రూ.300 చొప్పున రైతుల వద్ద నుంచి అక్రమంగా వసూలు చేస్తున్నారని విమర్శలు చేస్తున్నారన్నారు. వైసీపీ నాయకుల ప్రవర్తన చూస్తుంటే దొంగే దొంగ అన్నట్లుగా ఉందని ఏద్దేవా చేశారు. పత్రికలో వచ్చిన ఏవో కథనాలను చూసి దేవాదాయ భూములు టీడీపీ నాయకులు కాజేసారని ఆరోపిస్తున్నారు. ఈ విషయమై తహసీల్దార్ దేవాదాయ భూములు అన్యాక్రాంతం కాలేదని అన్ని సక్రమంగానే ఉన్నాయని వివరణ కూడా ఇచ్చారని పేర్కొన్నారు. అదేవిధంగా రైతులు తీసుకువచ్చిన శనగలు కొనుగోలు చేసేందుకు 300 రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నారని, వాటిని బాగు చేయించేందుకు అయిన ఖర్చుల కింద మాత్రమే రూ.300 రూపాయలు వసూలు చేయడం జరిగిందన్నారు. వైకాపా పాలనలో రైతుల పడిన ఇబ్బందులు వర్ణాతీతంగా ఉండేవని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయని వాటిని మీరు అప్పుడే మర్చిపోతే ఎలా అంటూ మొండితోక బ్రదర్స్ ను ప్రశ్నించారు. వైసీపీ పాలనలో నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో అవినీతి, అక్రమాలు, దోచుకోవడం దాచుకోవడం, దాడులు చేయించడం వంటివి ఉండేవని జరిగిన సంఘటన అప్పుడే మర్చిపోతే ఎలా మొండితోక బ్రదర్స్ అని ప్రశ్నించారు. మీ వైసీపీ దుష్ట పాలన పట్ల రాష్ట్ర ప్రజలకు విసుగు చెంది మీ పార్టీకి కేవలం 11 సీట్లకే పరిమితం చేసినాకానీ మీలో ఎటువంటి మార్పు రాకపోవడం శోచనీయమన్నారు. తప్పుడు ప్రచారాలు చేసుకుంటూ పోతే రానున్న ఎన్నికల్లో కూడా మీకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

# సాహితీవేత్త దుర్గాప్రసాద్ కు రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారం

ఉయ్యూరు, మార్చి 18 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము 2026 ఉగాది వేడుకల సందర్భంగా ప్రకటించిన ప్రతిష్ఠాత్మక ఉగాది పురస్కారానికి కృష్ణాజిల్లా ఉయ్యూరు కేంద్రంగా సాహిత్య , కళా మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న సరస భారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గబ్బిట దుర్గాప్రసాద్ ఎంపిక కావడం సాహిత్య రంగానికి గౌరవకారణంగా నిలిచింది. గబ్బిట దుర్గాప్రసాద్ 1940 జూన్ 27న కృష్ణాజిల్లా ఉయ్యూరులో జన్మించారు. తెలుగు సాహిత్యంపై ఆసక్తి పెంచుకుని ఉన్నత విద్యగా ఎం.ఏ (తెలుగు), బి.ఎడ్ పూర్తిచేసి, 1963 నుండి 1998 వరకు ఉపాధ్యాయునిగా సేవలందించారు. పదవీవిరమణ అనంతరం పూర్తిస్థాయిలో సాహిత్య సేవకు మరియు వారి కుటుంబ వారసత్వంగా ఉన్న స్థానిక కొత్త వంతెన సెంటర్ లోని శ్రీ సువర్చల ఆంజనేయ స్వామి వారి దేవస్థానం ధర్మకర్తగా ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అంకితమయ్యారు. 2009లో ఆయన స్థాపించిన సరస భారతి సంస్థ ద్వారా సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో విశేష సేవలు అందిస్తున్నారు. సాహిత్యానికి సంబంధించిన, ఆధ్యాత్మిక అంశాలపై పలు పుస్తకాలను స్వయంగా రచించడంతోపాటు, ఇతరులు రచించిన పుస్తకాలను కూడా సరస భారతి ద్వారా ప్రచురించడం చేస్తున్నారు. సరస భారతి స్థాపించిన నాటి నుండి క్రమం తప్పకుండా ప్రతినెల సాహిత్య కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోంది. 2026 మార్చి 15వ తేదీ 195 వ కార్యక్రమంగా ముందస్తు ఉగాది వేడుకలను కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఏటా ఉగాది సందర్భంగా సరస భారతి నిర్వహించే వేడుకలలో కవులను ప్రోత్సహించడం, సాహిత్యాన్ని ఆదరించడం, రచయితలను సత్కరించటం, సంబంధిత రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న వారికి దుర్గాప్రసాద్ తల్లిదండ్రుల పేరిట జీవన సాఫల్య పురస్కారాలు ఉగాది పురస్కారాలు అందించడం జరుగుతోంది.

### ఏటా సరస భారతి ఉగాది వేడుకలు :

ప్రతి సంవత్సరం ఉగాది కవి సమ్మేళనాలు, సాహిత్య సభలు, పుస్తకావిష్కరణలు నిర్వహిస్తూ తెలుగు భాషా వికాసానికి కృషి చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సాహిత్య చైతన్యాన్ని పెంపొందించడం, యువతలో రచనా ప్రతిభను వెలికితీయడం వారిని ప్రోత్సహించడం ఆయన ప్రత్యేకత.

### సాహితీ కార్యక్రమాలకు ప్రోత్సాహం :

గబ్బిట దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో అనేక సాహిత్య కార్యక్రమాలు, పురస్కార ప్రదానాలు, గురుపూజోత్సవాలు, సాంస్కృతిక వేడుకలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. పరిశోధనాత్మక దృక్పథంతో అనేక గ్రంథాలను రచించి, సంస్కృతి, చరిత్ర, ధార్మిక అంశాలపై విలువైన సాహిత్య సంపదను అందించారు.అంతేకాకుండా యూట్యూబ్ వంటి వేదికల ద్వారా సాహిత్య, ధార్మిక, చారిత్రక అంశాలపై ప్రసంగాలు చేస్తూ తెలుగు భాషను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. దేశ విదేశాల్లో



కూడా సరస భారతి సంస్థను విస్తరించి, అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సాహిత్యాన్ని పరిచయం చేయడం ఆయన విశేష కృషిగా నిలిచింది.

### విశేష సేవలకు గుర్తింపు :

తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణలో ఆయన చేసిన నిరంతర సేవలను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2026 శ్రీ పరాభవనవ సంవత్సర ఉగాది పురస్కారానికి ఎంపిక చేయడం ఆయన సాహితీ సేవలకు సరైన గుర్తింపుగా సాహితీ అభిమానులు భావిస్తున్నారు.ఈ పురస్కారం గబ్బిట దుర్గాప్రసాద్ కే కాకుండా ఉయ్యూరు ప్రాంతానికే గౌరవాన్ని తీసుకువచ్చింది. సాహిత్య సేవలో ఆయన మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సాహిత్య వర్గాలు ఆకాంక్షిస్తున్నాయి.

# మండలంలో అకాల వర్షం

- అకాల వర్షాలతో రైతులకు తీవ్ర నష్టం
- మామిడి మొక్కజొన్న మిరప పంటలకు అపార నష్టం
- తీవ్ర ఆవేదనలో రైతన్నలు



కంచికచర్ల,మార్చి 18(మనం న్యూస్ ): కంచికచర్ల మండలంలో బుధవారం సాయంత్రం గాలి, వానలతో అకాల వర్షం పడింది. మండల పరిధిలోని పాలు గ్రామాల్లో వడగళ్లతో కూడిన వానకు జనజీవనం అస్తవ్యస్తమైంది. మామిడి, మిర్చి ,మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈదురు గాలులతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది . రహదారులు జలమయమయ్యాయి. వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ వర్షంతో జనజీవనం అస్తవ్యస్తం అయ్యింది.

### మండలంలోని పలు గ్రామాలలో

# రైతన్న మీకోసం కార్యక్రమం



ఇబ్రహీంపట్నం మార్చి 18 (మనం న్యూస్ ): ఇబ్రహీంపట్నం మండలంలోని దాములూరు, చిలుకూరు, కాచవరం గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు మరియు పెద్దల రవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి నీటి భద్రత, పంటల ప్రణాళిక, ఆధునిక టెక్నాలజీ,ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్ గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందేశం ఉన్న పత్రం రైతులకు అందించారు.మరియు ఈ ఎల్ నినో వాతావరణ సూచిక ప్రకారం ఈ సంవత్సరం వర్షాలు తక్కువ పడతాయి అని,ఎక్కువ వేడిగా ఉంటుందని, ముందుగానే సాగు చేపట్టాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి యడవల్లి రజని,వెటర్నరీ అసిస్టెంట్ ,పాక్స్ (సొసైటీ) సీఈఓ సతీశ్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకుడు రవీంద్ర, దాములూరు నుండి చిట్టిబాబు, మధుసూదనరావు, అప్పారావు , చిలుకూరు , కాచవరం గ్రామాలలో రైతులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉగాది కానుక 'దివ్యాంగ శక్తి' పథకం



- సీట్ల కేటాయింపులో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యత
- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

ఇబ్రహీంపట్నం, మార్చి 18 (మనం న్యూస్): కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు ఉగాది కానుకగా 'దివ్యాంగ శక్తి' పథకం అమలుకు శ్రీకారం చుట్టిందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలోని ఏపీఎస్ ఆర్టీసీ బస్సు డిపోలో 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు బుధవారం ప్రారంభించారు. ఇబ్రహీంపట్నం నుంచి గొల్లపూడి వరకు దివ్యాంగులతో కలసి బస్సు ప్రయాణం చేశారు. గొల్లపూడిలో దివ్యాంగులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు దివ్యాంగులకు స్వయంగా ఆహారాన్ని వడ్డించారు. ముందుగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు స్వయంగా బస్సును నడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ గత ఏడాది డిసెంబరు 3న నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజున దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఆ మాటను ఇప్పుడు నిలబెట్టుకున్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో దాదాపు లక్ష మందికి లబ్ది కలుగుతుండగా, సీట్ల కేటాయింపులో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ప్రస్తుతం 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులు, 100 శాతం కంటి చూపు కోల్పోయిన వాళ్లు, 100 శాతం మూగ, చెవిటివారు, 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న మానసిక దివ్యాంగులు మాత్రమే ఏపీఎస్ఆర్టీసీ సిటీ, ఆర్డినరీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం వీరికి 50 శాతం రాయితీ లభిస్తోంది. 100 శాతం అంధత్వం, మానసిక వైకల్యం ఉన్న వారితో వచ్చే సహాయకులకు 50 శాతం రాయితీ లభిస్తోంది.

### 40 శాతం వైకల్యం దాటిన వారికి వర్తింపు

అయితే 'దివ్యాంగ శక్తి' పథకం కింద దివ్యాంగులకు పూర్తిగా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులు అందరికీ స్త్రీశక్తి పథకం వర్తించే అన్ని బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తుంది. వారితోపాటు వచ్చే సహాయకులకు ఈ బస్సుల్లో 50 శాతం రాయితీ లభిస్తుంది.

### ఇకపై 21 వర్గాలకు పథకం వర్తింపు

ఇప్పటి వరకు కేవలం 4 వర్గాల దివ్యాంగులకు మాత్రమే ఉచిత ప్రయాణ సౌకర్యం ఉండేది, ఇకపై 21 వర్గాల దివ్యాంగులకు ప్రభుత్వం ఈ సౌకర్యాన్ని కల్పించనుంది. శారీరక- మానసిక దివ్యాంగులు, ఆటిజం, నాడీ సంబంధ వ్యాధులు, తలసేమియా, హీమోఫిలియా, సికిల్ సెల్ వంటి వ్యాధిగ్రస్తులకు ఈ పథకంతో భరోసా కలుగుతుంది.

దివ్యాంగులకు క్యూఆర్ కోడ్తో ఉచిత డిజిటల్ పాస్లు జారీ

స్త్రీ శక్తి పథకం వర్తించే బస్సుల్లో దివ్యాంగులు కూడా ఉచితంగా ప్రయాణించవచ్చు. అవసరమైన డిజిటల్ పాస్లు మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ యాప్, ఏపీఎస్ ఆర్టీసీ యాప్ ద్వారా పొందవచ్చు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్లలోని 134 కౌంటర్లలో దివ్యాంగులకు సేవలు అందుతాయి. ఈ యాప్స్ ను సదరం యాప్ తో అనుసంధానించినందున ఫిజికల్ సర్టిఫికెట్స్ చూపించాల్సిన అవసరం లేదు. క్యూఆర్ కోడ్తో ఉచిత డిజిటల్ పాస్లు జారీ చేస్తారు. పథకం అమలుకు ప్రభుత్వం ఏటా రూ.207 కోట్లు సబ్సిడీగా అందిస్తుందన్నారు.

### దివ్యంగులకు అండగా సీఎం చంద్రబాబు

మేథాశక్తిలో, సృజనాత్మకతలో దివ్యంగులు అత్యంత ప్రతిభ కలిగి వుంటారని అన్నారు. దివ్యంగులకు సీఎం చంద్రబాబు ఎప్పుడూ అండగా నిలుస్తున్నారన్నారు. దివ్యంగుల పింఛన్ రూ.6వేలకు పెంచినట్లు పేర్కొన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన మాటకు కట్టుబడి 'దివ్యాంగశక్తి' పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. దివ్యంగుల తరపున సీఎం చంద్రబాబు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీల ఆర్థిక సాధికారత, విద్య, మతపరమైన మద్దతు కోసం రూ. 6,090 కోట్లను ఖర్చు చేస్తున్న ఘనత నారా చంద్రబాబు నాయుడు

### తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్



ఉయ్యూరు మార్చి 18 (మనం న్యూస్): ఉయ్యూరులోని స్వాతి టైలర్స్ బజార్లో సయ్యద్ అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొని మైనార్టీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోంది అని చెప్పిన రాజేంద్రప్రసాద్ ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మైనారిటీల కోసం ఆర్థిక సాధికారత, విద్య, మతపరమైన మద్దతుకు ప్రాధాన్యతనిస్తూ పలు సంక్షేమ పథకాలను చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని, 4.3 లక్షలకు పైగా ముస్లింలకు ఎన్టీఆర్ భరోసా పింఛను ఇవ్వడం జరుగుతుందని,ఇమామ్లు మరియు ముఅజ్జిన్లకు గౌరవ వేతనాలు పెంచిన ఘనత చంద్రబాబు నాయుడుదని రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మాజీ సభ్యులు అబ్దుల్ నజీర్, ముస్లిం మైనార్టీ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# 'దివ్యాంగ శక్తి' పథకం ప్రారంభించిన సెంట్రల్ ఎమ్మెల్యే

విజయవాడ సెంట్రల్, మార్చి 18( మనం న్యూస్): బుధవారం పైపుల రోడ్డు వద్ద తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది కానుకగా ప్రవేశపెట్టిన 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు దివ్యాంగులకు బస్ టికెట్లు అందజేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొండా ఉమా మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నేడు అమలు చేస్తున్నారని తెలిపారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో దాదాపు లక్షమందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరనుందని, బస్సుల్లో సీట్ల కేటాయింపులో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యత ఇవ్వనున్నామని. ప్రస్తుతం 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులు, పూర్తి అంధులు, మూగ చెవిటివారు, మానసిక వైకల్యం ఉన్నవారు ఏపీఎస్ఆర్టీసీ సిటీ మరియు ఆర్డినరీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తుండగా, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ప్రెస్ బస్సుల్లో 50 శాతం రాయితీ పొందుతున్నారు. సహాయకులకు కూడా 50 శాతం రాయితీ అందుతోంది.ఇకపై 'దివ్యాంగ శక్తి' పథకం కింద 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న ప్రతి దివ్యాంగుడికి స్త్రీశక్తి పథకం వర్తించే అన్ని బస్సుల్లో పూర్తిగా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. వారితో పాటు వచ్చే సహాయకులకు 50 శాతం రాయితీ కొనసాగుతుంది. ఇప్పటి వరకు కేవలం 4 వర్గాలకే పరిమితమైన ఈ సౌకర్యాన్ని ఇప్పుడు 21 వర్గాల దివ్యాంగులకు విస్తరించినట్లు తెలిపారు. శారీరక, మానసిక దివ్యాంగులు, ఆటిజం, నాడీ సంబంధిత వ్యాధులు, తలసేమియా, హిమోఫిలియా, సికిల్ సెల్ వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి ఈ పథకం ద్వారా ఉపయోగం చేకూరనుంది. దివ్యాంగులకు క్యూఆర్ కోడ్ ఆధారిత డిజిటల్ పాసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ యాప్, ఏపీఎస్ఆర్టీసీ



యాప్ ద్వారా పాసులు పొందవచ్చని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 134 ఆర్టీసీ కౌంటర్లలో కూడా సేవలు అందుబాటులో ఉంటాయని, సదరం యాప్తో అనుసంధానం చేసినందున ఫిజికల్ సర్టిఫికెట్లు అవసరం ఉండదన్నారు. ఈ పథకం అమలుకు ప్రభుత్వం ఏటా రూ.207 కోట్లు సబ్సిడీగా వెచ్చిస్తోందని తెలిపారు. దివ్యాంగుల తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మంత్రి నారా లోకేష్ కి ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

# పేదలకు పట్టాలివ్వరా? కార్పొరేట్లకు కట్టబెడతారా?

### ముగిసిన రాజధాని అభివృద్ధి వేదిక పాదయాత్ర

### 6 రోజులు.. 100 కిలోమీటర్లు.. ప్రజల గోడు విన్న బృందం

### రాజధానిలో కార్మికులు, కూలీల బతుకులు దయనీయం: సీఐటీయూ

మంగళగిరి రూరల్,మార్చి,18,(మనం న్యూస్): రాజధాని ప్రాంత ప్రజల కన్నీళ్లను తుడిచేవారు లేరా? అభివృద్ధి పేరిట సామాన్యుడిపై పన్నుల భారం మోపుతూ, పేదవాడి సొంతింటి కలను ఎందుకు కాలరాస్తున్నారు? అని రాజధాని అభివృద్ధి వేదిక నేతలు ప్రశ్నించారు. రాజధాని గ్రామాల్లోని రైతులు, కూలీలు, కార్మికుల సమస్యల అధ్యయనమే లక్ష్యంగా గత ఆరు రోజులుగా సాగిన పాదయాత్ర బుధవారంతో ముగిసింది. సుమారు 100 కిలోమీటర్ల మేర సాగిన ఈ యాత్రలో ప్రజలు తమ సమస్యలను బృందం ముందు వెళ్లబోసుకున్నారు. యాత్ర ముగింపు రోజైన బుధవారం కురగల్లు నుంచి ప్రారంభమై నిడమర్రు, టిడ్కో గృహాలు, బాపూజీ నగర్, బేతపూడి, నవులూరు మీదుగా ఎర్రబాలెం వరకు యాత్ర ఉధృతంగా సాగింది.

### పట్టాలకు నోచని పేదరికం..

పాదయాత్ర పొడవునా పేదల ఆవేదన మిన్నంటింది. ముఖ్యంగా కురగల్లు గంగానమ్మపేట, నిడమర్రు, నవులూరు ప్రాంతాల్లో చెరువు పోరంబోకు స్థలాల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న నిరుపేదల పరిస్థితి దయనీయంగా మారింది. 'తరతరాలుగా ఇక్కడే ఉంటున్నాం.. మాకు పట్టాలివ్వరా?' అంటూ వారు బృందం సభ్యులను ఆశ్రయించారు. కార్పొరేట్ సంస్థలకు వేల ఎకరాల భూములను అప్పగిస్తున్న ప్రభుత్వం, పేదలకు సెంటు భూమి ఇవ్వడానికి ఎందుకు వెనకాడుతోందని అభివృద్ధి వేదిక నేతలు నిలదీశారు. ప్రభుత్వ స్థలాల్లో ఏళ్ల తరబడి నివసిస్తున్న వారికి తక్షణమే యాజమాన్య హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. టిట్కో గృహ సముదాయాలలో అక్కడక్కడ కారుతున్నాయని, చమ్మ వస్తుందని వాటికి మరమ్మత్తులు చేపట్టాలని కోరారు.

### అడ్డగోలు పన్నులు సరి కాదు:

సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో కార్మికుల పరిస్థితి 'అడకత్తెరలో పోకచెక్క'లా మారిందన్నారు. రాజధానిలో భారీ భవనాలు నిర్మిస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అందడం లేదని, స్థానిక యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత లభించడం లేదని విమర్శించారు. మౌలిక వసతులు కల్పించకుండానే ప్రజలపై భారీగా ఇంటి పన్నులు మోపడం అన్యాయమన్నారు. భవన నిర్మాణ కార్మికులను గుర్తించి వారికి తక్షణమే గుర్తింపు కార్డులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 21వ తేదీన తుళ్లూరు సిఆర్డిఏ కార్యాలయం వద్ద సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు సమర్పించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్రజలు వారి వారి సమస్యలపై వినతులను సమర్పించాలని కోరారు. ఈ పాదయాత్రలో రాజధాని అభివృద్ధి వేదిక నాయకులు వై. నేతాజీ, ఎం. రవి, బూరుగ వెంకటేశ్వర్లు, కృష్ణ కాంత్, బి. లక్ష్మణరావు, జె. నవీన్ ప్రకాష్, కిరణ్, రాజముని, గైరుబోయిన నాగేశ్వరరావు, కిషోర్, చిట్టేల సీతా రామంజనేయులు, సమీర్, పవన్, యశ్వంత్, దేవరకొండ శ్రీనివాసరావు, కె. శ్రీనివాస్, ఖాసీం, సాహిద్ వలి తదితరులు పాల్గొన్నారు. ఈ యాత్రలో సేకరించిన ప్రజా సమస్యలపై సమగ్ర నివేదికను రూపొందించి, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని నాయకులు స్పష్టం చేశారు.



# మైనారిటీలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేసిన సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు




విజయవాడ సెంట్రల్ మార్చి 18( మనం న్యూస్ ): 25వ డివిజన్ కార్మికాపురం కూర్మయ్య వంతెన సెంటర్, 27వ డివిజన్ దుర్గాపురం రజక కళ్యాణమండపం మరియు 63వ డివిజన్ రాజీవ్ నగర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ముస్లిం మైనారిటీ కుటుంబాలకు రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ. సెంట్రల్ నియోజకవర్గంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు కఠోర ఉపవాస దీక్షలు నిర్వహిస్తున్న ఈ సమయంలో మైనారిటీ కుటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, నియోజకవర్గంలో సుమారు 10,000 మైనారిటీ కుటుంబాలు ఉన్నాయని, వీరందరికీ ఇంటింటికీ రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని... తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ మైనారిటీలకు అండగా ఉంటుందని, గతంలో కూడా రంజాన్ సందర్భంగా తోఫాలు అందించామని గుర్తు చేశారు. కొన్ని సందర్భాల్లో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పార్టీ నాయకులు తమ స్వంత నిధులతో కూడా సహాయం అందిస్తున్నారని, అంతేకాకుండా ప్రభుత్వం మసీదుల్లో సేవలందిస్తున్న ఇమామ్లు, మౌజన్లకు జీతాలు అందజేస్తోందని, మైనారిటీల సంక్షేమం కోసం అధిక నిధులు కేటాయిస్తోందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పింఛన్ల పెంపు, విద్యకు ఆర్థిక సహాయం వంటి కార్యక్రమాలు పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి దోహదపడుతున్నాయని... భవిష్యత్తులో కూడా అల్లాహ్ ఆశీస్సులతో మైనారిటీ వర్గాలు, పేదలు, బీసీలు, బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో:- డివిజన్ కార్పొరేటర్లు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిశ్రమల్లో వేసవి భద్రతా తనిఖీలు

- **కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాలతో ప్రత్యేక బృందాల చొరవ**




విజయవాడ,మార్చి, 18,(మనం ప్రతినిధి): వేసవి నేపథ్యంలో పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలతో పాటు ఇతర పారిశ్రామిక ప్రమాదాలు జరక్కుండా చూడటంలో భాగంగా ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని.. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పరిశ్రమల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల అధికారి (డీఐవో) ఎం.మధు తెలిపారు. బుధవారం ప్రత్యేక పారిశ్రామిక తనిఖీ బృందాలు కొండపల్లి ఐడీఏలోని నిఫ్టీ ల్యాబ్స్ తదితర సంస్థల్లో తనిఖీలు నిర్వహించాయి. ఈ సందర్భంగా పరిశ్రమల అధికారి మధు మాట్లాడుతూ పరిశ్రమలు, అగ్నిమాపక, ఫ్యాక్టరీలు, కాలుష్య నియంత్రణ మండలి, విద్యుత్, పోలీసు, కార్మిక శాఖ, బాయిలర్, రెవెన్యూ, ఏపీఐఐసీ, ఔషధ నియంత్రణ తదితర శాఖల అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫార్మా, కెమికల్, సిమెంటు, బాణసంచా గోదాములు, ఎల్పీజీ బాట్లింగ్ యూనిట్లు, మధ్య, భారీ పరిశ్రమలు తదితరాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు సరిగా ఉన్నాయో లేదో చెక్లిస్టు ప్రకారం తనిఖీలు చేస్తున్నట్లు వివరించారు. అగ్నిమాపక పరికరాల పనితీరు, ప్రమాదకర రసాయనాల నిల్వ విధానం, విద్యుత్ వ్యవస్థల స్థితిగతులు, భద్రతా పరికరాల ధ్రువపత్రాలు, కార్మికుల భద్రత తదితరాలపై దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు కొండపల్లి ఐడీఏలోని ఇన్కెమ్ ల్యాబ్స్, రాణి లైఫ్ సైన్సెస్, నిఫ్టీ ల్యాబ్స్, ఆర్చ్ ల్యాబ్స్ తదితర సంస్థల్లో తనిఖీలు నిర్వహించామని, మాక్ డ్రిల్స్ కూడా చేస్తున్నట్లు పరిశ్రమల అధికారి మధు తెలిపారు.

# దివ్యాంగ శక్తితో..దివ్యాంగులకు మేలు..

**• కృష్ణాజిల్లా కలెక్టర్ డికె బాలాజీ.**

మచిలీపట్నం మార్చి 18(మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు పలు రాయితీలు కల్పించడంలో భాగంగా దివ్యాంగ శక్తి పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు.బుధవారం ఉదయం కృష్ణా జిల్లా కలెక్టర్ పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార రాజా, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తిలతో కలసి పామర్రు లోని సచివాలయం-1 నుండి దివ్యాంగులతో ఉన్న గూడూరుకు ఒక బస్సు, కూచిపూడి కి మరో బస్సు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. పామర్రు నుండి గూడూరుకు నడిపిన బస్సులో జిల్లా కలెక్టర్ ప్రయాణించి స్వయంగా టికెట్ల యంత్రాన్ని మెడలో ధరించి గూడూరుకు ఉచిత టికెట్లను వికలాంగులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివ్యాంగుల యోగక్షేమాలను విచారిస్తూ వారు ఎక్కడ నుండి వస్తున్నారు, ఏమేం పనులు చేస్తున్నారు, ఎవరికైనా ఆర్థిక సహాయం అందించాలా అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు.అందులో కొందరు కళ్ళం ఫణి కుమార్ రెడ్డి తనకు డైరీ అవుట్ లెట్ ఏర్పాటుకు, ఇటికాల రాంబాబు తనకు బడ్డీ కొట్టు పెట్టుకోవడానికి, శాంతిరాజు ఆటో కోసం , ఆర్థిక సహాయం అందించాలని కోరగా వెంటనే కలెక్టర్ స్పందిస్తూ వారి వివరాలను రాసుకుని బ్యాంకర్లతో అనుసంధానం చేయాలని అధికారులకు సూచించారుఅలాగే పామర్రు నుండి కూచిపూడి కి నడిపిన మరో బస్సులో పామర్రు శాసనసభ్యులు, గౌడ కార్పొరేషన్ చైర్మన్ ప్రయాణించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగ శక్తి కార్యక్రమం ఓ వినూత్న మైన కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమం అన్నిచోట్ల ప్రారంభించడం జరుగుతుందన్నారు. వర్గాల్లోనూ ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నామన్నారు.గతంలో నాలుగు రకాల దివ్యాంగులకు మాత్రమే సిటీ బస్సుల్లో పూర్తి రాయితీ ఉండగా మిగిలిన బస్సుల్లో 50% రాయితీ ఉండేదన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం పైబడి వికలత్వం ఉన్న వారికి ఒకే విధంగా పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ ,మెట్రో ఎక్స్ప్రెస్ ఇలాంటి అన్ని రకాల బస్సులలో నూటికి నూరు శాతం రాయితీ కల్పిస్తూ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిం దన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశం మనకు చాలా రోజుల నుంచి మన దివ్యాంగులకి బస్సులో ఏం సౌకర్యం ఉంది దాన్ని చాలా వరకు మెరుగుపరచడం జరిగిందన్నారు. ఇది ఒక రకంగా వాళ్ళ జీవనోపాదులు పెంచుకునేదానికి కూడాను చాలా వరకు ఉపయోగపడుతుందన్నారు. చాలా మంది ఒక చోటు నుంచి ఇంకో చోటుకి వ్యాపారం కోసం గాని పని మీద గాని వెళ్లే దివ్యాంగులు కూడా చాలా మంది ఉన్నారన్నారు.

### ఈ కార్యక్రమం పెట్టడం చాలా హర్షణీయం

ప్రతి ఒక్క దివ్యాంగ సోదరులు కూడాను ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ తరపున కోరుతున్నానన్నారు.పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార రాజా మాట్లాడుతూ ఉగాది పండగ ఒకరోజు ముందే వచ్చిందన్నారు. దివ్యాంగుల మొహంలో చిరునవ్వు చూస్తున్నానన్నారు. ఎలా అయితే ఆరోజు ఇచ్చిన మాట ప్రకారం పింఛను 3000, రూపాయల న ుండి 6000 రూపాయల వరకు అవసరమైతే పరిస్థితులను బట్టి 10 వేలు, 15000 ఈ రకంగా పెన్షన్లు ఇచ్చి దివ్యాంగులను ఆదుక ుంటున్నామన్నారు. అదే తరహాలో ఉచిత రవాణా సౌకర్యంగా ఈరోజు దివ్యాంగుల శక్తి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అంగరంగ వైభవంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమం. అన్నారు. కృష్ణా జిల్లా పామర్రు




నియోజకవర్గంలో, జిల్లా కలెక్టర్ సమక్షంలో, అదేవిధంగా గురుమూర్తి ఆధ్వర్యంలో అందరి సమక్షంలో ఈరోజు ఈ కార్యక్రమాన్ని ముందడుగు వేయటం నాకు చాలా సంతృప్తిగా సంతోషంగా ఉందన్నారు. మరి ఒక బస్సు ఇక్కడి నుంచి గూడూరు వెళ్తుంది, ఇంకో బస్సు ఇక్కడి నుంచి కూచిపూడికి దివ్యాంగులతో కలిసి తాము కూడా ప్రయాణం చేస్తున్నామన్నారు.. బస్సులో అక్కడి నుంచి ఆ కార్యక్రమానికి.చేరుకున్న తర్వాత అక్కడ ప్రభుత్వ తరపున భోజనాలు అందరం కలిసి భోజనం చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏ రకంగా దివ్యాంగుల అభివృద్ధి కోసం వారి సంక్షేమం కోసం కట్టుబడి ఉంటుందని చెప్పారు. 21 నెలల్లోనే ఈ రకంగా అన్ని పథకాలను అమలు చేసిందన్నారు.గౌడ కార్పొరేషన్ చైర్మన్ వెంకట గురుమూర్తి మాట్లాడుతూ ఎంత బ్రహ్మాండంగా దివ్యాంగులందరూ కూడా సంతోషంగ ఈ రోజు నుంచి బస్ టికెట్ అవసరం లేదు. బస్సు ప్రయాణం చేయవచ్చన్నారు.తద్వారా ఒక ధైర్యాన్ని, మనోధైర్యం, ఆత్మగౌరవాన్ని, ఆత్మ ధైర్యాన్ని దివ్యాంగులందరికీ కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు అందజేశారన్నారుది ఇవ్యాంగులు పైకి ఎదగడానికి ఆర్థిక సహాయం కూడా ప్రభుత్వం అందజేస్తుందన్నారు.ఆ ప్రకారం బస్సులో గూడూరు ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్న దివ్యాంగులకు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక అధికారి ద్వారా భోజన వసతి ఏర్పాట్లు చేశారు.అలాగే కూచిపూడి బస్టాండుకు చేరుకున్న బస్సులోని దివ్యాంగులకు అక్కడే భోజనం ఏర్పాటు చేసి శాసనసభ్యులు చైర్మన్ వారితో కలిసి భోజనం చేశారు.




## రంజాన్ తోఫా కిట్లు పంపిణీ చేసిన బొండా రవితేజ

విజయవాడ సెంట్రల్ మార్చి 18( మనం న్యూస్): బుధవారం 30 వ డివిజన్ రామకృష్ణాపురం ముస్లిమ్స్ బజార్ వద్ద పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా. ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సొంత నిధులతో ముస్లిం మైనారిటీ కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా:- తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా రవితేజ పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ తోఫా కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా బొండా రవితేజ మాట్లాడుతూ సెంట్రల్ నియోజకవర్గంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు నిరంతరం ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రతి వర్గానికి అండగా నిలుస్తున్నారని తెలిపారు, పేద ప్రజలకు సహాయం చేయడం, మైనారిటీలకు ప్రోత్సాహం అందించడం, నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టడం వంటి అనేక కార్యక్రమాలతో బొండా ఉమా ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని.పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నియోజకవర్గంలోని ముస్లిం సోదర సోదరీమణుల కోసం ఇఫ్తార్ విందులు, రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రారంభించడం కూడా బొండా ఉమామహేశ్వరరావు ప్రజల పట్ల ఉన్న ప్రేమకు నిదర్శనమని. కార్యక్రమంలో భాగంగా డివిజన్లో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేయడం, సెంట్రల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ఉన్న ముస్లిం మైనారిటీ కుటుంబాలకు ఈ పవిత్ర రంజాన్ మాసంలో 15 వేల మందికి పైగా రంజాన్ తోఫాలను అందజేసి ప్రతి ఒక్కరూ ఆనందంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో బొండా ఉమామహేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని చేపట్టారని...రంజాన్ మాసం ఉపవాసాలు, త్యాగం, సేవ భావనకు ప్రతీక అని, ఈ పవిత్రమైన మాసంలో మనందరం మంచి ఆలోచనలతో ముందుకు సాగాలని, అల్లాహ్ ఇచ్చిన ఖురాన్లో చెప్పిన మంచిమాటలను మన జీవితాల్లో ఆచరిస్తూ సమాజానికి మంచి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ముస్లిం సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులందరూ ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు, రాష్ట్రం అభివృద్ధి చెందాలని, అందరి ప్రార్థనల్లో రాష్ట్ర శ్రేయస్సు కోసం ప్రార్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో:- 30వ డివిజన్ క్లస్టర్ ఇన్చార్జి ఘంటా కృష్ణమోహన్ డివిజన్ అధ్యక్షులు లక్కం రాజు శ్రీనివాసరాజు, ఇన్చార్జి కరణం రమణ, స్థానిక మైనార్టీ నాయకులు జిల్లు, బాజీ ,రఫీ, భద్రం, నాగమణి, లక్ష్మి, సరోజినీ, అనురాధ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగశక్తితో దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం



**• జెండా ఊపి పథకాన్ని ప్రారంభించిన ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు**

మచిలీపట్నం, మార్చి18,(మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగశక్తి పథకాన్ని ప్రవేశపెట్టి దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి ఎంతో లబ్ధిని చేకూర్చిందని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు పేర్కొన్నారు. బుధవారం ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ మచిలీపట్నం ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ లో దివ్యాంగశక్తి పథకం - ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దివ్యాంగ ప్రయాణికుల ఆర్టీసీ బస్సుకు జండా ఊపి పథకాన్ని ప్రారంభించారు. దివ్యాంగులతో కలిసి బస్సులో చిన్నాపురం వరకు ప్రయాణించారు. అనంతరం ఆయన మచిలీపట్నంలోని రహదారులు భవనాల అతిథి గృహానికి చేరుకొని దివ్యాంగులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా బస్టాండ్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన సభలో చైర్మన్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏర్పాటైన ప్రభుత్వాలలో స్త్రీలు, దివ్యాంగులను



గొప్పగా పట్టించుకున్న ప్రభుత్వం కేవలం కూటమి ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం స్త్రీలు, దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఎంతో లబ్ది చేకూర్చిందన్నారు. స్త్రీలకు స్త్రీ శక్తి పథకంతో ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ద్వారా వారిలో చైతన్యం వచ్చిందని, వారు ఉద్యోగాలు, చదువులు, దైవ దర్శనాలు, బంధువులను కలవడం చేస్తున్నారని, ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం స్త్రీలకు ఎంతో ఆర్థిక ప్రయోజనాన్ని చేకూర్చిందని గుర్తు చేశారు. గతంలో 33 శాతంగా ఉన్న స్త్రీల ప్రయాణం, స్త్రీ శక్తి పథకంతో 67 శాతానికి చేరుతుందని, మొత్తంగా 52 కోట్ల మంది పథకాన్ని వినియోగించుకున్నట్లు తెలిపారు. పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 1,826 కోట్లకు పైగా ఖర్చును భరించినట్లు చెప్పారు. దీనిని రాష్ట్ర ప్రభుత్వం భారంగా భావించకుండా స్త్రీ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని అన్నారు. ఇదే క్రమంలో మరో అడుగు ముందుకేసి దివ్యాంగుల సంక్షేమం కోసం ఉచిత బస్ ప్రయాణాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం కలిగిన దివ్యాంగులు పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ సర్వీసులలో ప్రయాణించవచ్చని, నాన్ స్టాప్, సప్తగిరి ఎక్స్ప్రెస్, అంతర్ రాష్ట్ర సర్వీసుల్లో 50 శాతం రాయితీతో ప్రయాణించవచ్చని వివరించారు. దృష్టిలోపం నూరు శాతం, మేధో వైకల్యం 40 శాతం ఉన్నవారికి వారి సహాయకులకు సైతం 50 శాతం రాయితీ వర్తించనున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ తెలిపారు. దివ్యాంగులకు గతంలో రద్దయిన 4 శాతం రిజర్వేషన్లు తిరిగి ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి వెంకటేశ్వర్లు, మచిలీపట్నం డిపో మేనేజర్ పెద్దిరాజు, ప్రత్యేక అధికారి నిత్యానంద్, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి కామరాజు, మచిలీపట్నం మార్కెట్ యార్డు చైర్మన్ కుంచె దుర్గా ప్రసాద్ (నాని), పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు కొనకళ్ళ జగన్నాథరావు ( బుల్లయ్య), పీవీ గజేంద్రరావు, లోగిశెట్టి స్వామి, గడ్డం రాజు, లంకే శేషగిరి, సోడిశెట్టి బాలాజీ తదితర కూటమి నాయకులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## కెఎల్‌యులో ఘనంగా ముగిసిన 5వ అంతర్జాతీయ గణిత సదస్సు

**తాడేపల్లి, మార్చి,18,(మనం న్యూస్)ః** కెఎల్ యూనివర్శిటీలో 5వ అంతర్జాతీయ గణిత సదస్సు బుధవారం నాడు ఘనంగా ముగిసింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ సదస్సుకు దేశ, విదేశాల నుండి గణిత పరిశోధకులు, విద్యార్థులు ఆన్ లైన్, ఆఫ్ లైన్ విధానంలో సదస్సుకు పెద్ద త్తున హాజరయ్యారు. ఒమన్ దేశానికి చెందిన సుల్తాన్ కాబూస్ యూనివర్శిటీ ఇసిఇ విభాగ ఆచార్యులు డాక్టర్ హాఫీజ్ మొహమ్మద్ ఆసిఫ్ మాట్లాడుతూ క్వాంటం కంప్యూటింగ్ మరియు కృత్రిమ మేధస్సు (ఏఐ) అనే అంశం పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. క్వాంటం కంప్యూటింగ్ తో కలిపిన కృత్రిమ మేధస్సు (ఏఐ) రాబోయే తరం వారికి ప్రస్తుతం ఉన్నటువంటి సాంకేతికత స్థానంలో ప్రత్యామ్నాయంగా ఉండబోతుందని అన్నారు. పంజాబ్ లోని ఎన్ ఐటి జలంధర్ లోని కంప్యూటర్ విభాగ ఆచార్యులు డాక్టర్ శాంసన్ అనోష్ బాబు మాట్లాడుతూ క్వాంటం మెకానిక్స్ సిద్ధాంతాలను ఉపయోగించి బయో మెడికల్ రంగంలో ఆవిష్కరణల యొక్క ఉన్నతిని క్వాంటం కంప్యూటింగ్ మరియు కృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా క్యాన్సర్ కారకమైనటువంటి వ్యాధుల నిర్ధారణకు,



ఖచ్చితత్వ మెడికేషన్ కు ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. ఇస్రో మాజీ శాస్త్ర వేత్త, కెఎల్ యు మెకానికల్ ఇంజనీరింగ్ ఆచార్యులు డాక్టర్ బి.నాగేశ్వరరావు మాట్లాడుతూ క్వాంటం కంప్యూటింగ్ మరియు కృత్రిమ మేధస్సు (ఏఐ) వస్తువు తయారీ రంగంలో తీసుకురాబోతున్న పెను మార్పుల వలన తయారీ వ్యయం, మరియు సమయం ఎంతగానో ఆదా అవుతుందని అన్నారు. దీని వలన వినియోగదారుల పైన ఆర్థిక భారం భారీ స్థాయిలో తగ్గుతుందని తెలిపారు. హైదరాబాదుకు చెందిన క్విన్ ఫోసిస్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఛీఫ్ సైంటిస్ట్ డాక్టర్ వి.మహేశ్వరరావు మాట్లాడుతూ క్వాంటం ఫిజిక్స్ సిద్ధాంతాలను ఉపయోగించి ప్రస్తుతం ఉన్నటువంటి ఈ క్వాంటం కంప్యూటింగ్ , కృత్రిమ మేధస్సును ఎంతగానో ముందుకు తీసుకుపోవచ్చునని పేర్కొన్నారు. కర్నూలు రాయలసీమ యూనివర్శిటీలోని గణిత విభాగాధిపతి డాక్టర్ పి.సుందరానంద్ మాట్లాడుతూ గణిత సిద్ధాంతాలను ఉపయోగించి ఈ క్వాంటం కంప్యూటింగ్ మరియు కృత్రిమ మేధస్సు మనకు ప్రస్తుతం ఉన్న అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోవడం ద్వారా మానవ జీవన విధానానికి మరింత సహాయకారిగా ఉండభోతుందని తెలిపారు. అనంతరం వీడ్కోలు సభను నిర్వహించి అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ, ప్రో వైస్ ఛాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎఫ్ ఇడి డైరెక్టర్ డాక్టర్ ఎ.జగదీష్, ఎంహెచ్ఎస్.డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, ఎఫ్ ఇడి ప్రిన్సిపల్ డాక్టర్ వి.కృష్ణా రెడ్డి, గణిత విభాగాధిపతి డాక్టర్ టి.శ్రీనివాసరావు , కన్వీనర్లు డాక్టర్ ఎస్.వి.సుబ్రమణ్యం, డాక్టర్ ఎన్.కొండారెడ్డి, గణిత, వివిధ విభాగాల ఆచార్యులు, పరిశోధనా విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## దివ్యాంగ శక్తి ఉచిత బస్సు ప్రయాణంతో కొత్త దిశ

- **దివ్యాంగుల ఆత్మవిశ్వాసానికి ఊతం**
- **సమాన అవకాశాల దిశగా కీలక అడుగ**
- **ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య**

**కంచికచర్ల, మార్చి 18(మనం న్యూస్ )ః** నందిగామ పట్టణంలో దివ్యాంగ శక్తి కార్యక్రమం బుధవారం స్ఫూర్తిదాయకంగా జరిగింది. సమాజ ప్రగతికి సమాన అవకాశాలే పునాది అన్న సంకల్పంతో దివ్యాంగుల కోసం ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి నందిగామ కొత్త బస్టాండ్ నుంచి కంచికచర్ల బస్టాండ్ వరకు దివ్యాంగులతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న దివ్యాంగులతో కలిసి చేసిన ఈ ప్రయాణం వారికి మరింత ఉత్సాహం నింపింది. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ, దివ్యాంగుల సామర్థ్యాలను గుర్తించి వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా వారి రోజువారీ జీవితం సులభతరం కావడంతో పాటు, వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా దివ్యాంగుల పట్ల సమాజంలో అవగాహన పెంపొందించడంతో పాటు, వారికి మరింత గౌరవం కల్పించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచిందన్నారు.



## సీఆర్డీఏ అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ

- **రాజధాని పనుల్లో మైన్స్ శాఖ భాగస్వామ్యం కీలకం**
- **తాజాగా ఆరు క్వారీ లీజులకు జిల్లాస్థాయి కమిటీ ఆమోదం**
- **ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ, మార్చి, 18,(మనం ప్రతినిధి)ః** నవ్య రాజధాని అమరావతి పనులకు సంబంధించి సీఆర్డీఏ అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికతో జిల్లా మైన్స్ శాఖ లీజుల సత్వర అనుమతులపై దృష్టిసారిస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. బుధవారం కలెక్టరేట్లో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన జిల్లాస్థాయి ప్రత్యేక కమిటీ సమావేశం జరిగింది. మైన్స్తో పాటు రెవెన్యూ, అటవీ, సీఆర్డీఏ, పర్యావరణం తదితర విభాగాల అధికారులు హాజరైన ఈ సమావేశంలో రాజధాని పనులకు సంబంధించి సీఆర్డీఏ అవసరాలు, జిల్లా సమన్వయ శాఖల భాగస్వామ్యం, ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నిర్మాణ పనులకు అవసరమైన గ్రావెల్, ఇతర మెటీరియల్ సరఫరాలో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నామని.. ఇప్పటికే దాదాపు 11 లక్షల టన్నుల గ్రావెల్కు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. మరో ఆరు క్వారీ లీజులకు సూత్రప్రాయ ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. వీటిలో అయిదు ప్రాంతాలకు తాత్కాలిక అనుమతులిచ్చినట్లు తెలిపారు. లీజు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు మైన్స్ శాఖ.. రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో కూడిన బృందాలు ప్రత్యేకంగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. కీలకమైన నిరభ్యంతర పత్రాల (ఎన్వోసీ) జారీకి రెవెన్యూ, అటవీ, పీసీబీ అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. రాజధాని అమరావతి అభివృద్ధి కీలకమైన ప్రాజెక్టు కావడంతో, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసేందుకు వీలుగా ఎప్పటికప్పుడు సమన్వయ శాఖల సమావేశాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. పర్యావరణ నిబంధనలను పూర్తిగా పాటిస్తూ అభివృద్ధి పనులు ముందుకు సాగేందుకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ అంశాన్ని జిల్లాస్థాయిలో అత్యంత ముఖ్యమైన కార్యాచరణగా పరిగణించి ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ లక్ష్మీశ దిశానిర్దేశం చేశారు. సమావేశంలో మైన్స్ డిప్యూటీ డైరెక్టర్ ఎ.శ్రీనివాస్ కుమార్, సీఆర్డీఏ ఇంజనీరింగ్ అధికారి బి.శ్రీనివాసరావు, పీసీబీ ఈఈ శ్రీనివాసరావు, డీఎఫ్వో జి.సతీష్, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎంఎస్ఐడిసి అధికారులతో
# చైర్మన్ చిల్లపల్లి సమీక్ష

**(మంగళగిరి,మార్చి,18,మనం న్యూస్)ః** మంగళగిరి, ఆటోనగర్ లోని ఏపిఎంఎస్ఐడిసి ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు సంస్థ ఉన్నతాధికారులతో ఏపీ ఎం ఎస్ ఐ డి సి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వంలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఏపీఎంఎస్ఐడీసీ సంస్థ చేపడుతున్న అభివృద్ధి పనులపై సంస్థ చీఫ్ ఇంజనీర్ నెహ్రూ సమక్షంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ డివిజన్లలో కొనసాగుతున్న నిర్మాణ పనుల పురోగతి, నిర్మాణ దశలో ఉన్న ప్రాజెక్టులను వేగవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలు, అలాగే వివిధ దశల్లో అమలవుతున్న పనుల స్థితిగతులపై సమగ్రంగా చర్చించారు. అధునాతన సదుపాయాలు, ఆధునిక వైద్య పరికరాల ఏర్పాటు ద్వారా చికిత్సా సేవలను ప్రజలకు సులభతరం చేసే విధానాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. అలాగే 100 పడకల ఆసుపత్రుల అభివృద్ధి, విద్యార్థినీ-విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాల కల్పన, ఆసుపత్రి సిబ్బందికి వసతిగృహాలు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశానికి వివిధ డివిజన్ల సూపరింటెండింగ్ ఇంజనీర్లు (ఎస్ ఈ లు), ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు (ఈ ఈలు) సంస్థ ఉన్నతాధికారులు హాజరయ్యారు.



## శ్రీ పరాభవనామ సంవత్సరంలో వైభవంగా ఉండాలి

- **జిల్లా ప్రజలకు కలెక్టర్ ఉగాది శుభాకాంక్షలు**

**విజయవాడ,మార్చి,18,(మనం న్యూస్)ః** అజ్ఞానం, అహంకారం, బలహీనతలను జయించి ఉన్నత స్థితికి ఎదిగేందుకు ప్రతీక అయిన శ్రీ పరాభవనామ సంవత్సరం జిల్లా ప్రజల జీవితాల్లో కొత్త విజయాల వెలుగులు నిండాలని ఆకాంక్షిస్తూ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు ప్రజల సంస్కృతిలో ఉగాది పండుగకు విశిష్ట స్థానం ఉందని, ఇది కేవలం కొత్త సంవత్సర ఆరంభం మాత్రమే కాకుండా ఆలోచనలు, ఆశయాలను పునర్నిర్మించుకునే ఒక గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఉగాది పచ్చడిలోని ఆరు రుచులు జీవితంలోని సుఖదుఃఖాలను సూచిస్తాయని, కష్టాలను కూడా సానుకూల దృక్పథంతో స్వీకరించి ముందుకు సాగితేనే నిజమైన విజయం సాధ్యమవుతుందని అన్నారు. ప్రతికూల ఆలోచనలను దూరం చేసి సానుకూల దృక్పథంతో జీవించాలని, అహంకారాన్ని విడిచి వినయంతో ముందుకు సాగితే సమాజం అభివృద్ధి దిశగా ప్రయాణిస్తుందని తెలిపారు. ఈ ఉగాది ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొనాలని, అందరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ ఎన్టీఆర్ జిల్లా విద్య, వ్యవసాయం, వాణిజ్యం పారిశ్రామిక, పర్యాటకం తదితర రంగాల్లో సమగ్రాభివృద్ధి సాధించి ప్రజల సర్వతో ముఖాభివృద్ధికి బాటలు వేయాలని కోరుకుంటు న్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.



# బాబాయిను చంపేసిన అబ్బాయిలకు త్వరలో జైలుకే



- **శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ**

మంగళగిరి,మార్చి,18,(మనం న్యూస్)ః వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో దోషులను కాపాడేందుకు జగన్మోహన్ రెడ్డి ఆయన బృందం చేస్తున్న విశ్వప్రయత్నాలు చూస్తుంటే రాష్ట్ర ప్రజలు అసహ్యించుకుంటున్నారని శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ ధ్వజమెత్తారు. తాడేపల్లి ప్యాలెస్ రాసిన స్క్రిప్టునే అవినాష్ రెడ్డి ప్రెస్ మీట్లో వల్లించారని ఆమె విమర్శించారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఎంపీ సీటు కోసమే సొంత బాబాయిని అత్యంత పాశవికంగా చంపిన దుర్మార్గులు, ఇప్పుడు న్యాయం కోసం పోరాడుతున్న సునీతమ్మ పైన కుట్రలు పన్నడం సిగ్గుచేటు. కడప ఎంపీ సీటు కోసమే వివేకా హత్య జరిగింది అని జగన్ సొంత చెల్లెలు వైఎస్ షర్మిల గారే సిబిఐకి వాంగ్మూలం ఇచ్చారు. దీనిపై నోరు విప్పే ధైర్యం జగన్కు గానీ, అవినాష్కు గానీ ఉందా? హత్య జరిగిన రోజు సాక్షి ఛానల్లో ప్రతి రెండు గంటలకు ఒక వార్త మార్చారు. మొదట గుండెపోటు అన్నారు, తర్వాత రక్తపు వాంతులు అన్నారు, చివరకు హత్య అని చెప్పారు. ఇదంతా జగన్ డైరెక్షన్ లోనే జరిగిందని, ఆ సమయంలో సాక్షి ఎడిటర్ తాడేపల్లి ప్యాలెస్కు వరుస ఫోన్లు చేయడం వాస్తవం కాదా? తెల్లవారుజామున 5 గంటలకే హత్య విషయం జగన్కు తెలుసని మాజీ సీఎస్ అజయ్ కల్లం తన స్టేట్మెంట్లో చెప్పారు. అంతటి విపత్తు జరిగితే, జగన్ కనీసం హెలికాప్టర్ తీసుకోకుండా, నిమ్మలంగా టిఫిన్లు చేసి 8 గంటల పాటు కార్లో ప్రయాణం చేయడం వెనుక ఆంతర్యం ఏమిటి? ఆ ప్రయాణంలోనే 'రక్తం తుడిచేయండి, కుట్లు వేయండి' అని ఫోన్లో ఆదేశాలు ఇచ్చింది నిజం కాదా? ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు సిబిఐ విచారణ కావాలని కోర్టుకు వెళ్లిన జగన్, ముఖ్యమంత్రి అయ్యాక తనకు సంబంధం లేదన్నట్లు సిబిఐ వద్దని చెప్పడం ఆయన ద్వంద్వ నీతికి నిదర్శనం. హత్య జరిగిన రోజున అవినాష్ రెడ్డి అనేకమందికి ఫోన్లు, మెసేజ్లు చేసినట్టు ఆధారాలు ఉన్నాయి. అవినాష్ ఒక ముద్దాయి అని తేలినప్పటికీ ఆయనను వెనకేసుకురావడం వెనుక ఉన్న 'అంతఃపుర రహస్యం' ఏమిటో ప్రజలకు చెప్పాలి. వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడు అవినాష్ రెడ్డిని కాపాడేందుకు జగన్మోహన్ రెడ్డి ఆడుతున్న నాటకాలు పరాకాష్టకు చేరుకున్నాయని విమర్శించారు. సీబీఐ అధికారులు సంకెళ్లు పట్టుకొని వెతుక్కుంటూ వస్తే, అరెస్టు నుంచి తప్పించుకోవడానికి అవినాష్ రెడ్డి కర్నూలు హాస్పిటల్లో దొంగలా దాక్కున్న విషయం రాష్ట్రం అంతా చూసింది. ఎవరికో ఒంట్లో బాగోలేదని సాకు చెప్పి పోలీసుల కళ్లు గప్పి తిరగడం వాస్తవం కాదా? ఇవన్నీ పక్కన పెట్టి, ఇప్పుడు ఏమీ ఎరగనట్టు ప్రెస్ మీట్లు పెడుతుంటే జనం నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కేసును పక్కదారి పట్టించడం కోసం స్వయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారే, చనిపోయిన వివేకానంద రెడ్డి గారి వ్యక్తిత్వం (క్యారెక్టర్) గురించి తప్పుగా మాట్లాడటం అత్యంత దారుణం. హంతకులను వదిలేసి, బాధితుడినే దోషిగా నిలబెట్టే ప్రయత్నం చేయడం మీకే చెల్లింది. అవినాష్ రెడ్డి తన ప్రెస్ మీట్లో ఇది 'మర్డర్ ఫర్ గెయిన్' అని మాట్లాడారు. నిజానికి ఇది వ్యక్తిగత లాభం కోసం జరిగిన హత్య కాదు.. ఇది 'మర్డర్ ఫర్ వైసీపీ పొలిటికల్ గెయిన్' వైసీపీ రాజకీయ ప్రయోజనాల కోసం జరిగిన హత్య. అదే మాట గనుక అవినాష్ ఒప్పుకొని ఉంటే, ఈ పాటికే కేసు ఒక కొలిక్కి వచ్చేదని వ్యాఖ్యానించారు. ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని అడ్డంకులు సృష్టించినా సునీతా రెడ్డికి ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని మేము నమ్ముతున్నాం. ఈ హత్య చేయించింది ఎవరు? వెనకుండి నడిపించిన సూత్రధారులు ఎవరు? అనే విషయాలను సీబీఐ త్వరగా బయటపెట్టాలని మేము కోరుతున్నాం. రక్తపు మరకలు కడిగేయాలని ఆదేశించిన వారు, సాక్ష్యాలను తారుమారు చేసిన వారు ఎంతటి వారైనా సరే శిక్ష పడక తప్పదని ఆమె హెచ్చరించారు.

# పిడుగుపాటుకు 10 మేకల మృతి



- **నిడమర్రు రైతుకు భారీ నష్టం**

మంగళగిరి,మార్చి, 18,(మనం న్యూస్) : మంగళగిరి మండలం బేతపూడి గ్రామ పరిధిలో బుధవారం సాయంత్రం సంభవించిన పిడుగుపాటుకు 10 మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. నిడమర్రు గ్రామానికి చెందిన పశుపోషకుడు మండిపూడి నరసింహారావు తన మేకలను మేత కోసం బేతపూడి పరిసరాల్లోని ఖాళీ స్థలాలకు తోలుకెళ్లగా, ఉరుములతో కూడిన వర్షం పడటంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. జీవనోపాధిగా ఉన్న మేకలు మరణించడంతో తనకు భారీగా ఆర్థిక నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం స్పందించి తమ్మును ఆదుకోవాలని బాధితుడు కన్నీరు మున్నీరవుతున్నాడు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్

# తప్పనిసరిగా పాటించాలి

- **ఆటో డ్రైవర్లు క్రమశిక్షణతో వాహనం నడపాలి**
- **రవికుమార్ ట్రాఫిక్ సిఐ**

విజయవాడ తూర్పు మార్చి 18 (మనం న్యూస్ )ః ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆటో ఎక్కే ప్రయాణికులకు ఏటువంటి అసౌకర్యం కలిగించరాదని.నగర పరిధిలో బస్టాపుల వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఆటోలు ఎక్కడపడితే అక్కడ ఆగరాదు.పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించరాదు స్కూలు పిల్లలను తీసుకువెళ్లే వాహనాలు ఆరుగురు పిల్లలకు మించి ఎక్కించరాద ని .మద్యం సేవించి ఆటోలు నడపరాదు ఆటో డ్రైవర్ వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా కాకీ యూనిఫారం ధరించాలి.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని ద్విచక్ర వాహనంపై త్రిబుల్ రైడింగ్ చేయరాదని. విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు ట్రాఫిక్ డిసిపి షరీన్ బేగం ఆదేశాలతో నగరం మొత్తం విస్తృతంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని సిఐ రవికుమార్ అన్నారు



# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

**ఎమ్మెల్యే గద్దె రామమోహన్**



విజయవాడ తూర్పు మార్చి 18 (మనం న్యూస్)ః ముఖ్యమంత్రి సహాయ నిధి నిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదవారి కుటుంబాలను సమయానికి ఆదుకుంటున్నారని. తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్రావు అన్నారు గురువారం 15వ డివిజన్ రామలింగేశ్వర నగర్ పడవలరేవు డౌన్( రుద్రభూమికి వెళ్ళేదారిలో) 110 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సి.ఎం.ఆర్.ఎఫ్) నుంచి మంజూరైన రూ.1,12,92,727ల విలువైన చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ముఖ్య అతిథి హజరై లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ పేదల కష్టాల్లో పాలుపంచుకోవాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ కలిసి ఈ సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేస్తున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వానికి రాష్ట్రంలోని ప్రజలందరూ కలిసి అండగా నిలబడి పూర్తి స్తాయిలో మద్దతు ప్రకటించాలన్నారు. ప్రజల అండతో కూటమి ప్రభుత్వం మరింత బలంగా తయారై మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు. సీఎంఆర్ఎఫ్ పథకం గురించి నేటికి తెలియని వారు చాలా మంది ఉన్నారని, వారికి కూడా ఈ పథకం గురించి తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ఈ విధంగా బహిరంగ సభను నిర్వహించి చెక్కులను అందచేస్తున్నామని చెప్పారు. సీఎంఆర్ఎఫ్ పథకానికి దరఖాస్తు చేసుకున్న వారికి చెక్కులు మంజూరు అయ్యేలా చేయడానికి తన కార్యాలయంలో ఐదుగురు సిబ్బంది ఈ పని మీద పనిచేస్తున్నారని చెప్పారు. నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన మరుసటి రోజే ఫించను ఒకే సారి వెయ్యి రూపాయలు పెంచి అందచేస్తున్నారని, గత వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి ఫించను వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదు సంవత్సరాల సమయం పట్టిందన్నారు. అంతేకాకుండా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే పథకాన్ని కూడా అమలు చేస్తున్నామన్నారు. వికలాంగులకు అండగా ఉండేందుకు ఆర్టీసీ



బస్సుల్లో వారు కూడా ఉచితంగా ప్రయాణించే పథకాన్ని కూడా తమ ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పారు. ప్రజలంతా కూటమి ప్రభుత్వానికి అండగా ఉంటే మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ అమలు చేస్తారని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ముమ్మనేని ప్రసాద్, పొట్లూరి సాయిబాబు, పేరెపి ఈశ్వర్, శింగంశెట్టి రమేష్, గాదిరెడ్డి అమ్ములు, కొవ్వూరు కిరణ్, నామేశ్వరరావు, శిరీష గాంధి, సుగసాని రత్నశ్రీ, మైలుమూరు పీరుబాబు, దున్నా రత్నం, హయత్ ఖాన్, పెనుగొండ శ్రీను, నందిపాటి దేవానంద్, యార్లగడ్డ సందీప్, చిన్నం ఈశ్వరరావు, చెరుకూరి మురళి, పలువురు డివిజన్ అధ్యక్షులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు మంత్రి ఉగాది శుభాకాంక్షలు



అమరావతి,మార్చి,18,(మనం ప్రతినిధి)ః ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ పరాభవ నామ ఉగాది పర్వదినం సందర్భంగా హదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సర ఆరంభ ఉగాది పండుగ ప్రతి ఇంటికీ కొంగ్రొత్త ఆశలు, లక్ష్యాలు, ఆలోచనలు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఉగాది మన సంస్క తి, సంప్రదాయాల ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. ఉగాది పచ్చడి ద్వారా షడ్రుచులను (తీపి, చేదు, పులుపు, కారం, వగరు, ఉప్పు) సమ దష్టితో ఆస్వాదిస్తూ జీవితంలో ఎదురయ్యే ప్రతి అనుభవాన్ని సమానంగా స్వీకరించాలనే సందేశం లభిస్తుందని...ఆమేరకు నడుచుకోవలని మంత్రి సూచించారు. ఈ నూతన తెలుగు సంవత్సరంలో రాష్ట్రం అన్ని రంగాల్లో మరింతగా అభివద్ధి సాధించాలని, రైతులు, కార్మికులు, యువత, మహిళలు... అన్నివర్గాల ప్రజలు సంతోషంగా, సుభిక్షంగా ఉండాలని ఆయన కోరారు. సమాజంలో ఐక్యత, సహకారం పెరిగి శాంతి సౌభ్రాతత్వాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఆరోగ్యం, ఐశ్వర్యం, విజయాలు ప్రతి ఇంటిలో నిలిచేలా ప్రతి కుటుంబం ఆనందంగా ఉగాది పండుగను జరుపుకోవాలని ఆయన తన సందేశంలో పేర్కొంటూ...రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# దివ్యాంగులకు చంద్రన్న చేయూత



మీకు
మేమున్నాం చేయూత...అంటూ దివ్యాంగులకు సరికొత్త శక్తిని అందించారు ఏపీ సీఎం చంద్రబాబు. మీతోనే మా ప్రయాణం అంటూ... మంగళగిరి నుంచి పెనుమాక వరకూ వారితో కలిసి కదిలారు... త్రిమూర్తులు... చంద్రన్న, పవన్, లోకేష్. కూటమి ఇచ్చిన రాయితీలతో తమ జీవితంలో కొత్త వెలుగు వచ్చిందని దివ్యాంగులు... వేనోళ్ళ కొనియాడిన ఘటన... నవ్యాంధ్రలో నవశకానికి దారిచూపింది.

















